క్లుప్తంగా

మత్తు పదార్థాలకు బానిసకావొద్దు


కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

కాళేశ్వరం: గంజాయి, మత్తుపదార్థాలకు బానిసకావొద్దని మహదేవపూర్ సీఐ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన పోలీస్‌స్టేషన్‌లో గంజాయి వినియోగదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. యువత గంజాయి, ఇతర చెడు వ్యాసనాల జోలికి వెళ్లొద్దని, సన్మార్గంలో నడవాలన్నారు. సీఐతో మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ పాల్గొన్నారు.

నియామకం


రమేష్‌చారి

కాళేశ్వరం: విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా కార్యదర్శిగా మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన చీర్లవంచ రమేష్ చారి గురువారం నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రమేశ్ చారి మాట్లాడుతూ.. తనపై ఉన్న నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి, జిల్లా అధ్యక్షుడు ఆకునూరి సతీశ్‌చారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి వీణవంక శ్రీనివాస్ చారిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ద్వార తోరణం నిర్మాణంలో హైమాస్ట్ లైటు!



కాళేశ్వరం: కాళేశ్వరంలో మే నెలలో నిర్వహించిన సరస్వతీనది పుష్కరాల్లో దేవాదాయ శాఖ ఇంజనీర్లు, సంబంధిత కాంట్రాక్టర్ల బాగోతం ఒక్కొక్కటిగా బయటపడుతుంది. హైమాస్ట్ లైటుకు సంబంధించిన స్తంభంలోనే కాళేశ్వరం మెయిన్ ఘాట్ వద్ద నిర్మాణం చేపట్టిన ద్వార తోరణం (ఆర్చీ) నిర్మాణం పైస్లాబు వేశారు. కనీసం తొలగించి నిర్మాణంలో స్లాబులో రాకుండా చూడాల్సిన ఇంజనీర్లు నిద్రమత్తులో ఉన్నారు. ఇంత జరుగుతున్న దేవాదాయశాఖ అధికారులు కళ్లు ఉండి కూడా గంతలు కట్టుకున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిధులు దుర్వినియోగంపై విచారణ చేపట్టి సంబంధిత కాంట్రాక్టర్, ఇంజనీర్లపై చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

బాలిక మృతిపై కేసు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కుదురుపల్లి గ్రామానికి చెందిన మారవేయిన మధుకర్ కూతురైన అనన్యశ్రీ (4నెలలు)చిన్నారి అనారోగ్యం కారణంగా గురువారం జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుంది. చిన్నారి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహదేవపూర్ ఎస్సై టి.సాయిశశాంక్ తెలిపారు.

ముసాయిదా ఓటరు జాబితా ప్రదర్శన


కాటారం: జాబితాను ప్రదర్శిస్తున్న అధికారులు

రేగొండ/కాళేశ్వరం/కాటారం: స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకల్లో భాగంగా రేగొండ, మహదేవపూర్, కాటారం మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో ఓటరు, పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను అధికారులు ప్రకటించారు. 28 నుంచి 30 వరకు అభ్యంతరాల స్వీకరణ, ఈ నెల 30న రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి, 31న అభ్యంతరాలను పరిష్కరించి సెప్టెంబర్ 2న జిల్లా పంచాయతీ అధికారి ద్వారా తుది జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు.


రేగొండ: ఓటరు ముసాయిదాను ప్రదర్శిస్తున్న ఎంపీడీఓ వెంటేశ్వరరావు

భూపాలపల్లి అర్బన్: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర దంపతులు



చిట్యాల: హనుమాన్ దేవాలయంలో..



మొగుళ్లపల్లి: గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



భూపాలపల్లి అర్బన్: వినాయక విగ్రహాన్ని తీసుకువెళ్తున్న భక్తులు



కొలువుదీరిన గణపయ్య


టేకుమట్లలో..


భూపాలపల్లి అర్బన్: కలెక్టర్ కార్యాలయంలో పూజలు చేస్తున్న అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్

జిల్లా వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో, ఇళ్లల్లో భక్తులు గణపతి విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. వాడవాడల మండపాలకు రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా తీర్చిదిద్దారు. పలు చోట్లు అన్నదానాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


చిట్యాల: గణపతి మండపంలో పూజలు చేస్తున్న భక్తులు


రామకిష్టాపూర్(వి)లో..


మొగుళ్లపల్లిలో..


రాఘవరెడ్డిపేటలో..


అంబట్‌పల్లిలో..


కాళేశ్వరం: గణపతి మండపంలో పూజలు చేస్తున్న అర్చకులు


కాళేశ్వరం: గణపతిని మండపానికి తీసుకువెళ్తున్న యువకులు

జాప్యం లేకుండా సీఎంపీఎఫ్ సేవలు


సమావేశంలో పాల్గొన్న అధికారులు

భూపాలపల్లి అర్బన్: జాప్యం లేకుండా సీఎంపీఎఫ్ సేవలను ఉద్యోగులకు త్వరగా అందించేందుకు కృషి చేస్తున్నామని సీఎంపీఎఫ్ రీజినల్ కమిషనర్ గోవర్ధన్ తెలిపారు. ఏరియాలోని జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎంపీఎఫ్, పెన్షన్‌కు సంబంధించిన లావాదేవీలు అన్ని సీ–కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నట్లు తెలిపారు. క్లెయిమ్స్ త్వరితగతిన పూర్తిచేయడానికి ప్రయసు అనే పద్ధతిని తీసుకువచ్చినట్లు చెప్పారు. బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్‌గా సీఆర్‌పీఎఫ్, పెన్షన్‌కి సంబంధించిన క్లెయిమ్‌లను సెటిల్ చేస్తున్నామన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సీఎంపీఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చన్నారు. కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో ఏజీఎం సివిల్ రవికుమార్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, పర్సనల్ అధికారులు, అన్ని గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక


ప్రజావేదికలో మాట్లాడుతున్న అధికారులు

మల్హర్: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పనులపై చేపట్టిన 16వ విడత సామాజిక తనిఖీ నివేదికలపై మండల కేంద్రం తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు నిర్వహించిన సుమారు రూ.4 కోట్ల పైచిలుకు నిధులతో చేపట్టిన పనులకు సోషల్ ఆడిట్ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. తనిఖీల నివేదికలను ప్రజావేదికలో ప్రజావేదికలో డీఆర్పీలు చదివి వినిపించారు. పలు చోట్ల పనుల కొలతల్లో తేడాలు ఉన్నట్లు, నాటిన మొక్కలు అధిక శాతం చనిపోయినట్లు, మస్టర్ రోల్స్లో కొట్టివేతలు ఉన్నట్లు తెలిపారు. కూలీలకు వేతనాలు, మస్టర్లలో తేడాలున్నాయని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పలు అంశాలపై ఈజీఎస్ అధికారులు, టెక్నికల్ అసిస్టెంట్లు, కార్యదర్శుల నుంచి రూ.65,342 రికవరీకి ఆదేశించినట్లు డీఆర్డీఓ బాలకృష్ణ, డీవీఓ రుబినా తెలిపారు. అనంతరం డీఆర్డీఓ మాట్లాడుతూ.. ఈజీఎస్ సిబ్బంది, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలన్నారు. నిధులను దుర్వినియోగం చేసిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు రికవరీ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ మొండయ్య, ఎంపీడీఓ శ్రీనివాస్, క్వాలిటీ కంట్రోల్ అధికారి ధర్మ్‌సింగ్, ఏపీఓ హరీష్, ఎస్ఆర్పీ వెంకన్న పాల్గొన్నారు.

మేనేజర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

● బ్యాంక్ ఎదుట ప్రజాసంఘాల ఆందోళన


తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

కాటారం: తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మహాముత్తారం శాఖ మేనేజర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలోని బ్యాంక్ ఎదుట ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. మేనేజర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. కొప్పుల చంద్రక్క అనే మహిళలకు తెలియకుండా ఆమె ఖాతాలోకి బ్యాంక్ మేనేజర్ డబ్బులు జమచేసి తిరిగి తన దగ్గరి వ్యక్తికి ట్రాన్స్‌ఫర్ చేశారని వారు ఆరోపించారు. ఇలా కొంత మంది ఖాతాల్లోకి మేనేజర్ డబ్బులు జమ చేసి తిరిగి అతడి స్వప్రయోజనాల కోసం ఆయన దగ్గరి వారి ఖాతాల్లోకి చేర్చుకుంటున్నారని పేర్కొన్నారు. మోసపూరిత చర్యలకు పాల్పడుతున్న మేనేజర్‌పై కేసు నమోదు చేసి విచారణ జరపాలని అధికారులను డిమాండ్ చేశారు. బాధితులతో కలిసి తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, అంబేడ్కర్ సంఘం మండల అధ్యక్షుడు రామగిరి రాజు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మందల రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మార్క రాముగౌడ్, అనిల్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, బాలజీ, గణేశ్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఒర్రెలో పడి గేదెమృతి


మృతి చెందిన గేదె

కాళేశ్వరం: ఒర్రెలో పడి గేదె మృతి చెందిన సంఘటన మహదేవపూర్ మండలం పలుగులలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని మచ్చ రాజయ్యకు చెందిన గేదె మేతకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆచూకీ కోసం వెతుకగా గ్రామ సమీపంలోని పంట చేనుల్లోని ఒర్రెలో పడి మృతి చెందింది. రూ.40వేల వరకు విలువ ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు. కార్యదర్శి సమ్మయ్య, వెటర్నరి అసిస్టెంట్ లక్ష్మణ్ పంచనామా చేశారు.

నాణ్యమైన భోజనం అందించాలి

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు


మొగుళ్లపల్లి : కల్యాణలక్ష్మి లబ్ధిదారులతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు


భూపాలపల్లి రూరల్: పాఠశాలలో ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి రూరల్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంజూరునగర్‌లో ఉన్న ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదిలో ఆహార పదార్థాలను తిని పరిశీలించారు. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

వాగు వరద ఉధృతి పరిశీలన

జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు భూపాలపల్లి మండలం మోరంపల్లి గ్రామ శివారులోని మోరంచపల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఎమ్మెల్యే స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆయా శాఖల అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, కల్యాణ లక్ష్మి చెక్కులు, కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు.

రేగొండలో..

రేగొండ: మండలంలోని లింగాల మహాత్మ జ్యోతి బాపూలే గురుకులాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌తో కలిసి తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనాన్ని అందించాలన్నారు. అలాగే స్టోర్ రూమ్ లోని కూరగాయలను పరిశీలించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రేగొండలో 40, కొత్తపల్లిగోరిలో 31 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు ఆయా మండల కేంద్రాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, తహసీల్దార్లు లక్ష్మీరాజయ్య, శ్వేత, ఎంపీడీఓలు వెంకటేశ్వరరావు, రాంప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి పథకం వరం లాంటిదని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసీల్దార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీత, ఎంపీడీఓ సురేందర్, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, చిట్యాల మార్కెట్ చైర్మన్, వైస్ చైర్మన్, శ్రీదేవి, ఎండి రఫీ, నాయకులు తక్కళ్లపెల్లి రాజు, కుమారస్వామి, శివారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలో కేంద్రంలోని రైతు వేదికలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు గురువారం 46 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యం, తహసీల్దార్ షేక్ ఇమామ్ బాబా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ, టేకుమట్ల మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, నాయకులు చిలుకల రాయకోంరు, బుర్ర శ్రీనివాస్, దొడ్డి కిష్టయ్య, బుర్ర లక్ష్మన్, కుమార్, గడ్డం కొమురయ్య, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత


ఎల్‌ఓసీ పత్రం అందజేస్తున్న సచిన్

మల్హర్: మండలంలో మల్లారం గ్రామానికి చెందిన వేదినేని ప్రియాంక అనారోగ్య సమస్యతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆర్థిక సాయం కోసం కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంత్రి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించాడు. ఆస్పత్రి సహాయకుడు సచిన్ ద్వారా హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఎల్‌ఓసీ పత్రానికి కుటుంబ సభ్యులకు అందించారు.

వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ వేడుకలు



భూపాలపల్లి రూరల్: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


మహదేవపూర్‌లో..


జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్/కాటారం/కాళేశ్వరం: జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో, కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లిలో, మహదేవపూర్ మండల కేంద్రంలో గురువారం దివ్యాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్) ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు.. వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. దివ్యాంగుల హక్కులు, సమాజంలో జరుగుతున్న అసమానతలను రూపుమాపడం కోసం దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఎన్నో పోరాటాలు చేసినట్లు తెలిపారు.

ఉత్సవాలకు తరలిరావాలి


మంత్రికి ఆహ్వానపత్రం అందిస్తున్న నాయకులు

టేకుమట్ల: హైదరాబాద్‌లో నేడు(శుక్రవారం) నిర్వహించే సర్వాయి పాపన్న సేవాపురస్కారాలు, సర్దార్ సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం ఎనిమిదో ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర వ్యాప్తంగా గౌడన్న తరలిరావాలని సర్దార్ సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు పొన్నం భిక్షపతిగౌడ్ గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌కు ఆహ్వానపత్రాన్ని అందించారు. ఆయన వెంట గౌడ సంఘం నాయకులు ఉన్నారు.